క్లుప్తంగా

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ జయదేవ్

నంగునూరు(సిద్దిపేట): గ్రామాభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని డీఆర్‌డీఓ జయదేవ్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి, సమస్యలపై చర్చించారు. వెంకటాపూర్‌లో ఉపాధిహామీ పథకంలో 2024–25కు సంబంధించి సమగ్ర భాగస్వామ్య ప్రణాళికపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధి కూలీలకు మంత్రి హరీశ్‌రావు సహకారంతో స్టీల్ బాటిల్, టిఫిన్, జ్యూట్ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు గజ్వేల్‌కు మంత్రి హరీశ్‌రావు రాక

గజ్వేల్: నియోజకవర్గంలో మంగళవారం మంత్రి హరీశ్‌రావు పర్యటించనున్నారు. సుమారు రూ. 500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. రింగు రోడ్డు, పత్తి మార్కెట్ యార్డు, మోడల్ బస్టాండ్, ప్రజ్ఞాపూర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రాజీవ్ పార్కు, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, సెట్విన్ కార్యాలయం, పద్మశాలి భవన్‌తో పాటు అంబేద్కర్ భవన్‌లను ప్రారంభిస్తారు. వీటితో మరిన్న అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. ఉదయం 8.30 గంటల నుంచి నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపెల్లి

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బెజ్జంకి ఉప సర్పంచ్ ఆదూరి శౌరెడ్డితో పాటు పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు సోమవారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ఉండండి



బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: పట్టణానికి చెందిన బండి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం కాగా విషయం తెలుసుకున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం దుబ్బాక దుకాణ సముదాయానికి చెందిన 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు ఆహ్వానించారు.

స్వచ్ఛత అందరి బాధ్యత



సిటిజన్లను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: స్వచ్ఛతకు ప్రజలందరూ సహకరించి చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా సిటిజన్లు, పారిశుధ్య కార్మికులను సోమవారం సన్మానించారు. అంతకుముందు గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆయిలేని అనిత, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభం

గజ్వేల్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 4వ వార్డులో నిర్మించతలపెట్టిన హెల్త్ సబ్ సెంటర్ పనులను సోమవారం కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి ప్రారంభించారు.

చిరస్మరణీయుడు గాంధీజీ

మహాత్మాగాంధీ జయంతిని సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ చిరస్మరణీయుడని కొనియాడారు.



గజ్వేల్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రతాప్‌రెడ్డి, తదితరులు



సిద్దిపేటలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు



హుస్నాబాద్: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



చేర్యాల: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు



చిన్నకోడూరులో..



కోహెడ: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ కీర్తి తదితరులు



హుస్నాబాద్‌రూరల్: గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ మానస తదితరులు



దుబ్బాకరూరల్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

ఘనంగా శౌర్య జాగరణ యాత్ర



యాత్రలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సోమవారం శౌర్య జాగరణ యాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా భజరంగ్ దళ్ స్టేట్ కన్వీనర్ శివరాములు మాట్లాడుతూ.. గత నెల 30 నుంచి ఈనెల 14 వరకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ విభాగ్ రాజారాం, సిద్దిపేట జిల్లా కార్యదర్శి నరేష్, మురళి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మౌన దీక్షకు తరలిన ఉపాధ్యాయులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఉద్యోగ దంపతులు ఒకే చోట విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ ఉద్యోగ దంపతులు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మౌనదీక్షకు జిల్లా కేంద్రం నుంచి తరలివెళ్లారు. 13 జిల్లాల్లో పెండింగ్‌లో ఉంచిన ఉపాధ్యాయ దంపతుల బదిలీలు వెంటనే జరపాలని డిమాండ్ చేశారు.

రుతుప్రేమపై మహిళలకు అవగాహన

సిద్దిపేటజోన్: మహిళకు రుతుచక్రం వరమని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల అన్నారు. సోమవారం ఎన్జీఓ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 8, 12 వార్డుల మహిళలకు రుతుప్రేమపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్లాత్ ప్యాడ్స్ ఎంతో శ్రేయస్కరమని పేర్కొన్నారు. పట్టణంలో తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సరోజ, డీపీఓ దేవకీదేవి, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

నేడే ఐఓసీ ప్రారంభం

కొండపాక(గజ్వేల్): కొండపాకలో రూ.7.82 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన సమీకృత కార్యాలయ భవన సముదాయం ప్రారంభానికి సిద్ధమైంది. మంగళవారం మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. సుమారు 150 నుంచి 200 మంది కూర్చునేలా సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాల్, పార్కింగ్ స్థలం, మరిన్ని కయర్షియల్ షెట్టర్లు ఉండేలా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను సోమవారం గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు.



కొండపాక ఐఓసీ కార్యాలయం

ఆర్థిక సహాయం

గజ్వేల్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు సంగుపల్లికి చెందిన బడే భాస్కర్–రజిత దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో భాస్కర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు సోమవారం రూ. 3,500 విలువ చేసే నిత్యావసర సరుకులతో పాటు రూ. 11,500 నగదు, ఆర్థిక సాయం అందించి మనోధైర్యం కల్పించారు.

బహుజనుల రక్షణకే 'బీవీఎఫ్'

బెజ్జంకి(సిద్దిపేట): బహుజన సమాజ రక్షణ కోసమే బహుజన వాలంటీర్ ఫోర్స్ (బీవీఎఫ్) ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రామచంద్రం పేర్కొన్నారు. రాష్ట్ర కన్వీనర్ రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేహధారుడ్య శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఈసందర్భంగా త్రీకే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి బాలయ్య, ప్రభాకర్, సుమలత పాల్గొన్నారు.

నివాళి



శాస్త్రీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు

దుబ్బాక: లాల్ బహదూర్ శాస్త్రీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం ప ట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ ఏర్పాటుపై హర్షం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దండ్యాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేశ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, సందీప్, శివకుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కేసీఆర్ ఘనతే..

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట)/చేర్యాల(సిద్దిపేట): గ్రామాల అభివృద్ధి సీఎం కేసీఆర్ ఘనతేనని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిష్టంపేటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శమని కొనియాడారు. గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్ష నాయకులు రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి నిరూపించాలని సవాల్ విసిరారు. ప్రధాని మోదీకి తెలంగాణ మీద ప్రేమ ఉంటే ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ మరోసారి అవకాశం ఇస్తే భారీ మెజార్టీతో గెలిచి బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తన, సర్పంచ్ భీమనపల్లి కరుణాకర్, జెడ్పీటీసీ సిద్ధప్ప, ఆలయ మాజీ చైర్మన్ గీస భిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం చేర్యాల పట్టణ పరిధిలోని 2వ వార్డులో రూ. 5 లక్షల వ్యయంతో చేపడుతున్న వడ్డెర కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.



పల్లెప్రకృతి వనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

మద్యంతో పేదల బతుకులు ఆగం

చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో మద్యం ఏరులై పారుతోందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి అక్కడే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వాడకో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో యువత మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టిన ఆశా కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్‌మెన్ కార్యదర్శి తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు స్వామి, మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మీడియా రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి



సిద్దిపేట: గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టుల ధర్నా



గజ్వేల్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

సేవ్ జర్నలిజం పేరుతో జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు సోమవారం నిరసన తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. సిద్దిపేటలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ)జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడారు. జాతీయస్థాయిలో మీడియా రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

మంత్రి పర్యటన జయప్రదం చేద్దాం

వర్గల్(గజ్వేల్): మండలంలో మంగళవారం మంత్రి హరీశ్‌రావు పర్యటనను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం వర్గల్‌లో జెడ్పీటీసీ బాలు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు నాగరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ **నూతన నియామకం**

బెజ్జంకి(సిద్దిపేట): మండల కేంద్రానికి చెందిన దొంతరవేని మహేష్‌ను ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆసంఘం జిల్లా కార్యదర్శి శంకర్ సోమవారం తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్, సీపీఐ మండల కార్యదర్శి రూపేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **కోహెడకు రూ. 1.25 కోట్ల నిధులు**

కోహెడ(హుస్నాబాద్): కోహెడలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు రూ. 1.25 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు పేర్యాల నవ్య దేవేందర్‌రావు తెలిపారు. ఇటీవల మంత్రికి ఇచ్చిన వినతి మేరకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రికి, సహకరించిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

◆ **4న గజ్వేల్‌లో భారీ ర్యాలీ**

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఈనెల 4వ తేదీన గజ్వేల్‌లో నిర్వహించే ముదిరాజ్‌ల సింహగర్జన ర్యాలీని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. చట్ట సభలో జనాభా ప్రకారం ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించడం లేదని ఆరోపించారు. సమావేశంలో యూత్ అధ్యక్షుడు సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ, సలహాదారుడు బలరాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడ, కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, ముద్దాపూర్ గ్రామాల్లో సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. బొబ్బాయిపల్లిలో ఎస్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, దుద్దెడలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, ముద్దాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఆరెపల్లి మహదేవ్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు ఎమ్మెల్యే రసమయి పర్యటన**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లు అందించడంతో పాటు బేగంపేటలోని ఆనందయ్య మఠం షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవాల కోసం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు తరలిరావాలని కోరారు.

◆ **నేడు రక్తదాన శిబిరం**

గజ్వేల్: ఐడీబీఐ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రజ్ఞాపూర్ శాఖలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మేనేజర్ వినయ్‌కుమార్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆర్‌వీఎం ఆసుపత్రి–సిద్దిపేట సేవా భారతి సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

◆ **రెడ్డి సంఘం అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి**

తొగుట(దుబ్బాక): మండలంలోని బండారుపల్లి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కుంభం బాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ శారద రఘోత్తంరెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కొండల్‌రెడ్డి, కోశాధికారిగా మెట్ల శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు.

◆ **క్షీరాభిషేకం**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామునిపట్లలో గౌడ సంఘం ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు గానూ సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బాలయ్య, సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **గణేష్ లడ్డూ @ 38,116**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లిలో సోమవారం గణేష్ లడ్డూ వేలం నిర్వహించగా రూ. 38,116 సర్పంచ్ గద్దల రమేష్ దక్కించుకున్నాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయకుడి ఆశీర్వాదంతో మూడోసారి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

◆ **ఎన్‌ఎస్‌యూఐ నూతన మండల అధ్యక్షులు**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఎన్‌ఎస్‌యూఐ మండలాల అధ్యక్షులను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడిగా గ్యార రఘుపతి, చిన్నకోడూర్‌కు వాసరి అజయ్, నంగునూర్‌కు పిల్లి మహేష్, నారాయణరావుపేటకు బోకూరి అనిల్‌ను నియమించారు.

◆ **జీఓ 2తో ఉద్యోగులకు అన్యాయం**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 2తో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాల్వ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం అర్బన్ మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ప్రమోషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.

◆ **ఉపాధిహామీపై అవగాహన**

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పందిల్లలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించారు. రైతులకు, కూలీలకు ప్రయోజనం చేకూర్చే పనులు ఉన్నాయని వాటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రమేశ్ వివరించారు.

◆ **పారిశుధ్య కార్మికులకు సన్మానం**

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామునిపట్లలో అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు బైతి దుర్గయ్య మాట్లాడుతూ.. తమ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ **చేపల పెంపకంతో ఉపాధి**

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీతో ముదిరాజ్, బెస్త కులస్తులకు ఉపాధి కల్పిస్తోందని మత్స్యశాఖ అధికారి గౌతమి అన్నారు. సోమవారం నర్మేట, పాలమాకుల, రాజగోపాల్‌పేట, అంక్షాపూర్ గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలను వదలారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మత్స్యకారులు పాల్గొన్నారు.